ప్రవక్తల్లోని ప్రతీ ఒక్క ప్రవక్తకు అద్భుతాలు ఇవ్వబడ్డాయి,ఆ ప్రకారంగా వారి ప్రజలు విశ్వసించేవారు

అబూ హురైరహ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన: “ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: «ప్రవక్తల్లోని ప్రతీ ఒక్క ప్రవక్తకు అద్భుతాలు ఇవ్వబడ్డాయి,ఆ
ప్రకారంగా వారి ప్రజలు విశ్వసించేవారు, నిశ్చయంగా నాకు దైవవాణి (ఖుర్ఆన్) ఇవ్వబడింది,అల్లాహ్ దాన్ని నా వైపుకు పంపాడు, కాబట్టి ప్రళయదినాన అత్యధిక
అనుచరులు నాకు ఉంటారని నేను ఆశిస్తున్నాను». [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: అల్లాహ్ ప్రవక్తలందరికీ మద్దతునిచ్చి, వారి దైవదౌత్యానికి నిదర్శనంగా ఉండే అసాధారణ అద్భుతాలను వారికి ప్రసాదించాడు, వాటిని చూసినవారు వారి సత్యసంధతను విశ్వసించవలసి వచ్చేది మరియు ఆ సవాలులో అవిశ్వాసి దానిని తిప్పికొట్టలేక నిస్సహాయుడైపోయేవాడు, కానీ అతను దానిని తిరస్కరించి మొండిగా ప్రవర్తించేవాడు. నిశ్చయంగా ఆయన సల్లల్లాహు అలైహివ సల్లం యొక్క అద్భుతం మరియు మహిమ అల్లాహ్ ఆయనపై అవతరింపజేసిన ఖుర్ఆన్. ఎందుకంటే దానిలో స్పష్టమైన మరియు నిరంతరమైన అద్భుతాలు ఉన్నాయి, దాని ప్రయోజనాలు అధికంగా మరియు సర్వవ్యాప్తిగా ఉన్నాయి. అంతేగాక దానిలో (ఇస్లాం వైపు) ఆహ్వానం, సాక్ష్యం మరియు భవిష్యత్తులో జరగబోయే విషయాల గురించి సమాచారం ఉంది. అందువల్ల దాని ప్రయోజనం అక్కడ హాజరైన వారికి, హాజరు కాలేక పోయిన వారికి, ఉన్నవారికి మరియు భవిష్యత్తులో ఉండబోయేవారికి అందరికీ చేరుతుంది. ఆ తర్వాత ఆయన ఇలా అన్నారు: "కాబట్టి ప్రళయ దినాన వారిలో అత్యధిక అనుచరులు కలవాడిని నేనే అవుతానని ఆశిస్తున్నాను.

https://sunnah.global/hadeeth/te/show/65231